


సోమవారం 11 ఆగస్టు 2025 పేజీలు : 10

## బోనాల పండుగ కు హాజరై ప్రత్యేక పూజలు చేసిన

మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 10:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో శ్రావణ మాసంలో నిర్వహించే బోనాల పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, అంసన్పల్లి నరసింహారెడ్డి లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఇరువురిని ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి పిల్లి శివకుమార్, వైస్ చైర్మన్ మంగల్ పర్తి స్వామి యాదవ్ లు శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలను అండగా ఉంటా

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**నంగునూరు( ప్రజా జ్యోతి )** మండలంలోని పలువురు కార్యకర్తల కుటుంబాలను ఆదివారం రోజు మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పరామర్శించారు. కోనాయిపల్లి గ్రామానికి నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదం లో తీవ్ర గాయాలు కాగ అదేవిధంగా వెంకటాపూర్ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త నక్క లింగా ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా అదేవిధంగా పాలమాకుల గ్రామానికి చెందిన రంగు రమేష్ తండ్రి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తూ , వారి కుటుంబాలకు అన్ని విధాలు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ,ఎడ్ల సోమిరెడ్డి , దువ్వల మల్లయ్య ,రాగుల సారయ్య, లింగం గౌడ్, కోల రమేష్ గౌడ్, సంతోష్ రెడ్డి, రవీందర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరపల్లి గ్రామంలో.. పిడుగు పడి ఆవు మృతి

**కోహెడ, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** వేంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన దాన బోయిన రాజు రూ.78 వేల రూపాయల విలువైన ఆవు, ఆదివారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో పిడుగు పడి చనిపోయింది. పాడి ఆవుపై ఆధారపడి జీవనం కొనసాగించే తన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి సాయం అందించాలని బాధిత రైతు రాజు కోరుతున్నాడు.

# నులిమేద్దాం



## నేడు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ

- నులి పురుగులతో రక్తహీనత
- అన్ని ఏర్పాట్లు పూర్తి వైద్యులు సలహాలు

**తొగుట ఆగస్టు10( ప్రజా జ్యోతి ):** కనుచూపుకు కనిపించని నులి పురుగును నిర్మిల్లిద్దాం. పిల్లలకు ఆరోగ్యం పై శ్రద్ధ వహిద్దాం. చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా చలాకిగా ఉన్నప్పుడే చదువులో జీవితంలో రాణిస్తారు. తల్లిదండ్రులు ప్రత్యేక పరిరక్షణతో పిల్లల్లో పోషకాహార లోపం రక్తహీనత తగ్గించి శారీరక మానసికంగా అభివృద్ధి తోడ్పాటున అందించారు. నులి పురుగు పేగులు రక్తాన్ని పిలిచి పిప్పిచేస్తూ రక్తహీనతకు కారణం అవుతుంది. అధిక శాతం అనారోగ్య సమస్యలకు కారణం అవుతున్నాయి. జాతీయ నులి పురుగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో ఈనెల 11వ తేదీన నులి నివారణ మందులు పంపిణీకి వైద్య ఆరోగ్య శాఖ సర్వం సిద్ధం చేసుకుంది. ఇలా వ్యాప్తి చెందుతుంది కలుషిత ఆహారం ఈగలు వాలుతూ దుమ్ము ధూళి పడిన పదార్థాలు తినడం వలన వ్యాప్తి చెందుతుంది. బహిరంగ ప్రదేశాల్లో కాళ్లకు చెప్పులు లేకుండా మరుగుదొడ్లకు వెళ్లడం ద్వారా వచ్చే అవకాశం ఉంది. ఆకుకూరలు కూరగాయలు పండ్లు వంట సరుకులను శుభ్రమైన నీటితో కడకపోవడం తినే ముందు తిన్న తర్వాత చేతులు శుభ్రం లోపించడం ఇంటి పరిసరాలు ఆపరిశుభ్రంగా ఉంచడం వల్ల నులి పురుగుల లార్వాల్ జీర్ణ కోశం లోకి ప్రవేశిస్తాయి. ఇవీ రకాలు నులి పురుగుల్లో బద్దె నట్టలు కొంకి కొరడా తేలిక పాములు దారపు నీరు గడ్డ వంటి రకరకాల నులి పురుగుల రకాలు ఉన్నాయి. ఇవి ఎక్కువ శాతం చిన్నారుల పొట్టలో స్థావరం ఏర్పరచుకుంటాయి. వారి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తాయి. లక్షణాలు ఇవే మలం వెళ్లే మార్గంలో దురద అజీర్ణం వాంతులు విరోచనాలు పొడి దగ్గు నిరసన కాలేయం పెరగడం ఆడపిల్లల్లో తెల్లబట్ట కావడం ఎక్కువసార్లు మూత్ర విసర్జన పరువు తగ్గడం కోసం కడుపునొప్పి చదువులు ఏకగ్రత లేకపోవడం ఎదుగుదల తగ్గడం మలంలో రక్తం పడడం జ్వరం తలనొప్పి ఆకలి లేకపోవడం అంటే లక్షణాలు ఉంటాయి. నివారణ చర్యలు తీసుకోవాలి భోజనానికి ముందు ఆటలు మల విసర్జన తర్వాత చేతుల శుభ్రం చేసుకోవాలి. పరిశుభ్రత పాటించడంతోపాటు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తీసుకోవాలి. తీపి పదార్థాలను పిల్లలకి దూరంగా ఉంచాలి. తినే సమయంలో వేడి పదార్థాలను ఉండేలా చూసుకుంటూ మలబద్ధకం రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. పీచు పదార్థాలు ఎక్కువగా ఉన్న హారాలు తీసుకునేలా తల్లిదండ్రులు చూడాలి. మాత్రలు ఇలా వాడుకోవాలి మధ్యాహ్న భోజనం చేసిన తర్వాతనే పిల్లలకు ఆల్ఫెండజెల్ మాత్రలు వేయాలి. అనారోగ్యంతో ఉన్నవారు పూర్తిగా కోలుకున్న తర్వాతనే మాత్రలు వేసుకోవాలి. ఏడాది వయసు ఉన్నవారికి గర్భిణులు బాలింతలు కాలేయ వ్యాధిగ్రస్తులు ఉదర సంబంధిత కేన్సర్ ఉన్నవారికి పుట్టుకతో గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారికి ఈ మాత్రలను ఇవ్వకూడదు. ఒకరి నుంచి 2 ఏళ్లలో చిన్నారులకు సగం గోలి రెండు నుంచి మూడు ఏళ్ల పిల్లలకు ఒక టాబ్లెట్లు పోడి చేసి నీటిలో కలిపి తాగించాలని సూచించారు. మూడు నుంచి 19 సంవత్సరాల బాలురు మాత్రం గోలినే నమిలి మింగాలని చెప్తున్నారు. జిల్లాలో 1 నుంచి 19 వరకు మొత్తం 2.29.720 మంది ఉన్నారని, నులి పురుగులు నివారణ మాత్రలు పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా వైద్యాధికారి ధన్ రాజ్ తెలిపారు.

## వివాహా, శుభ కార్యాలకు హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట( ప్రజా జ్యోతి )** సిద్దిపేట పట్టణం లో పలు వివాహా, శుభకార్యాలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు హాజరై నూతన వధు వరులని ఆశీర్వదించారు.. బృందావన్ బంకెట్ హాల్ లో కొనయపల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడీ కొడుకు రీసెప్షన్ కు, కొండ భూదేవి గార్డెన్ లోని పి ఏ సి ఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి కూతురి ఎంగేజ్మెంట్, నమస్తే తెలంగాణ జిల్లా స్టాఫర్ శ్రీనివాస్ రెడ్డి గృహ ప్రవేశం లో పటేల్ గార్డెన్ లో, మీలాన్ గార్డెన్ లో, వయోల గార్డెన్, పోలీస్ కన్వీసన్షన్ హాల్, ముదిరాజ్ ఫంక్షన్ హాల్, పద్మ నాయక గార్డెన్ లో జరిగిన పలు వివాహలకు హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు

# ఘనంగా బోనాల పండుగ

**ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,**

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 10:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో ఆదివారం నాడు శ్రావణమాసం బోనాల పండుగ ను గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, రైతులు దిన దిన అభివృద్ధి చెందాలని గ్రామ దేవతలు కోరుకున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు కర్ణాకర్ రెడ్డి, మాధవ రెడ్డి, వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, తెలంగాణ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ తరుణ్, మండల్ యూత్ ప్రెసిడెంట్ అక్బర్, సుధీర్, మండల నాయకులు వారాల గణేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, యువ నాయకులు బుర్ర మురళి గౌడ్,



పెద్దపులి సతీష్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గొల్ల స్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లి మధు, గుర్రాల బాలేష్, బెస్త భద్రయ్య, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రవీందర్, యువ నాయకులు ఆంజనేయులు, దినేష్ రెడ్డి, పెద్దపులి శంకర్, ముస్కురు కన్నయ్య, పిల్లి నరేష్, బుర్ర వినయ్,సంద్ర విష్ణు, పిల్లి ప్రవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# జిల్లా వ్యాప్తంగా జ్వర సర్వే పగడ్బందీగా నిర్వహించాలి

**కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.**

**బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**కౌడిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు10.** మూడు రోజులకు మించి జ్వరంతో బాధపడుతున్నట్లయితే తక్షణమే దగ్గరలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులతో పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రోగులకు సూచించారు. ఆదివారం కౌడిపల్లి మండలం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ, ఇన్ పేషెంట్ ,మందుల స్టాక్ రిజిస్టర్ ,తదితర రిజిస్టర్ లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జ్వర సర్వేను నిర్వహించడం జరుగుతున్నదని, అయితే వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు సంభవిస్తున్నాయని, ప్రజలు సీజనల్ వ్యాధుల వల్ల ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను జ్వరం వచ్చినప్పుడు తక్షణమే డాక్టర్ ను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని చెప్పారు. ప్రత్యేకించి 3 రోజులకు మించి జ్వరం ఉన్నట్లయితే నిర్లక్ష్యం చేయకుండా దగ్గర్లో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చి డాక్టర్ తో చూయించుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులతో పాటు, అన్ని రకాల జబ్బులకు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అంతేకాక అవసరమైన మందులు సైతం సిద్ధంగా ఉన్నాయని, అందువల్ల ప్రజలు ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు వారి పరిధిలో ఎప్పటికప్పుడు జ్వరపీడితులను గమనిస్తూ ఉండాలని, ఆశ, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ఎప్పటికప్పుడు గ్రామాల నుండి సమాచారాన్ని సేకరించి వైద్యం అందించే విధంగా సిద్ధంగా ఉండాలని, ఇందుకు గాను మందులతో పాటు, ఇతర పరీక్షలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. కౌడిపల్లి మండలంలో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాన్ని పరిశీలించి,నాణ్యత ప్రమాణాలతో సెప్టెంబర్ నాటికి పనులు పూర్తి చేయాలని ని ఆదేశించారు. కౌడిపల్లిలోనీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి, వంటగది, నిల్వ గది నిర్వహణ, శుభ్రత మరియు త్వరగా పాడైపోయే వస్తువుల నాణ్యత మొదలైన వాటిని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పేదింటి వధువు వివాహానికి పుస్తే మట్టెలు బహుకరణ

**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 10** మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ కూర రఘోత్తంరెడ్డి సిద్దిపేట జిల్లా గోనెపల్లి గ్రామం లో పేదింటి వధువు బొగ్గుల బాలవ్వ - కీ?శే?నారాయణ ముదిరాజ్ గారి కుమార్తె చి.ల.సౌ.తేజస్విని వివాహం సందర్భంగా పుస్తె,మట్టెలను బహూకరించిన మాజీ శ్రీ కూర రఘోత్తంరెడ్డి గారి ఆదేశానుసారం తాళ్లపల్లి ప్రవీణ్ గౌడ్ చేతుల మీదిగా అందజేయడం జరిగింది



## పట్టపగలే వీధి లైట్లు వెలుగుతున్న పట్టించుకోని అధికారులు.

**అల్లాదుర్గం ఆగస్టు 09 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మండల పరిధిలోని గొల్ల కుంట పంచాయతీ పరిధిలోని పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్న సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువై వారి నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్ అధికారులు, పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొల్లగుంట పంచాయతీ వెళ్లే రహదారిపై నిత్యం వీధి దీపాలు పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతుండడంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుందని, దీనిపై ఎన్నోసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తున్న పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ వృధా కాకుండా ఆన్ ఆఫ్ స్విచ్లు ఏర్పాటుచేసి ప్రజాధనాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.



## రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి,,

**ం పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 10:** కొత్తగా పాస్ బుక్కులు వచ్చిన రైతులు రైతు బీమా నమోదు చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి అన్నారు, ఆదివారం ఆయన మాట్లాడుతూ రైతు బీమా నమోదుకు 13.08.2025 చివరి తేదీ అని తెలిపారు,భూభారతి పోర్టల్లో 05-06-2025 నాటికి డిజిటల్ సైన్ చేసిన పట్టాదారులు పాత,కొత్త అర్హులైన రైతులు బీమా నమోదు చేసుకోవాలన్నారు, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు గల రైతులు రైతు బీమా నమోదుకు అర్హులని,నమోదు కోసం రైతులు ఆధార్ కార్డు,భూమి పట్టా పాస్‌బుక్,నామినీ ఆధార్ కార్డు,రైతు బీమా ఎన్రోల్మెంట్ ఫామ్,జిరాక్స్,ఒరిజినల్,పత్రాలు తీసుకుని రైతు వేదికలో గల అగ్రికల్చర్ అధికారికి కలిసి రైతు బీమా ను నమోదు చేసుకోవాలని వెంకట్రాంరెడ్డి సూచించారు,

## గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో పాడి గేదె మృతి,,



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 10:** శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన రైతు మెతుకు బాల్లేష్ కు చెందిన పాడి గేదె ను శనివారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో మృతి చెందింది, రైతు బాలేష్ పాడి గేదె పాలతో జీవనం సాగిస్తున్నాడు, పాడి గేదె విలువ సుమారు 1,20,000 ఉంటుంది అన్నారు, ప్రభుత్వం తనకు సహాయం,ఉపాధి కల్పించాలని రైతు కోరారు,

